ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

బుధవారం | 5-08-2026 | పేజీలు : 16

## పకడ్బందీగా పోలీస్ ఉద్యోగ నియామకాలు



- పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించాయి. 14 పేజీలో...

## రూ.2 కోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



మహాదేవపురం డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- బతుకమ్మ బండ, కైసర్‌నగర్ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం.
- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు
-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

12 పేజీలో...




10 పేజీలో...

## ఇరవై ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం

- సొంత ఖర్చులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు సర్పంచ్ గబ్రు చౌహాన్
- సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ
- సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపిన వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్,తాండ వాసులు

నందిగామ:ఆగస్టు 04(విజన్ ఆంధ్ర న్యూస్); గత ఇరవై సంవత్సరాలుగా సిడి తాండలో తండా వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు స్థానిక సర్పంచ్ గబ్రు చౌహాన్ పరిష్కరించారు.

16 పేజీలో...

# విద్యుత్ లీకేజీతో యువకుడి మృతి

- బాలానగర్ టీ-జంక్షన్ వద్ద అర్ధరాత్రి విషాదం
- చెరకు రసం దుకాణం వద్ద విద్యుత్ లీకేజీ గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు
- మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించిన పోలీసులు
- మృతుడి వయస్సు 28--30 సంవత్సరాల మధ్యగా అంచనా
- మృతుడి వివరాలు తెలిసిన వారు బాలానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి



16 పేజీలో...



# రెండవ వార్డులో వీధి దీపాల ఏర్పాటు

**- హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు**

నందిగామ:ఆగస్టు 04(విజన్ ఆంధ్ర న్యూస్); నందిగామ మండల కేంద్రంలోని రెండవ వార్డులో మంగళవారం స్థానిక ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,స్థానిక నాయకులతో కలిసి వీధి దీపాలను ఏర్పాటు చేశారు.ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా నందిగామలో అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ కొమ్ము కృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పట్నం కృష్ణ యాదవ్,నాయకులు ఎర్రగారి రమేష్,నరేందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,తడకల జంగయ్య, అభిరామ్,సంపత్,బాల్ రాజ్,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గంలో తల్లిపాల వారోత్సవాలు



అందోల్ ఆగష్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈసందర్భంగా శిశువులకు తొలి ఆరు నెలలు తల్లిపాలే ఉత్తమ ఆహారమని, తల్లిపాల వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ తేజ అశ్విని , సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ , అంగన్వాడీ టీచర్లు, గ్రామ గర్భిణులు శిశువుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి దేవాలయ సమీపంలో మిషన్ భగీరథ పనులకు శ్రీకారం

**- మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టిన సర్పంచ్ కొమ్ము కృష్ణ**

నందిగామ:ఆగస్టు 04(విజన్ ఆంధ్ర న్యూస్); మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయ సమీపంలోని పదకొండవ వార్డుసభ్యుడు కిట్టు ఆధ్వర్యంలో మంగళవారం మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులకు సర్పంచ్ కొమ్ము కృష్ణ శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరించేందుకు మిషన్ భగీరథ పనులకు శ్రీకారం చుట్టామన్నారు.అదేవిధంగా ఈ వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్,నాయకులు ఎర్రగారి రమేష్,నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్య భద్రతే ధ్యేయం..

**- నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**- సీఎం సహాయనిధి ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీ పత్రం అందజేత**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నిరంతరం కృషి చేస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జీడిమెట్ల డివిజన్‌కు చెందిన నిరుపేద దరఖాస్తుదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను మంగళవారం చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డకు చెందిన అన్నబోయిన శాంత (భర్త: స్వర్గీయ మల్లేష్)కు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,00,000 విలువైన ఎల్ఓసీ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం అందేలా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమమే ఆయన ప్రజాసేవకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, రాకేష్ జాలిగం, చంద్రశేఖర్ రెడ్డి, జయం చారి, డీజే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6న 'ఛలో హైదరాబాద్'...

**- విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాట పిలుపు**

**- షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 4 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించే 'ఛలో హైదరాబాద్' విద్యార్థుల మహా ధర్నాను విజయవంతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పిలుపునిచ్చింది. ప్రభుత్వ విద్య పరిరక్షణ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ తెలిపారు.షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశాల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన శ్రీకాంత్, వేలాది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్ఎఫ్ఐ ప్రభుత్వం వెంటనే పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించాలని, విద్యార్థుల సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేసింది.ఆగస్టు 6న జరిగే మహా ధర్నాకు షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వడ్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్, చరణ్, నాయకులు శివ, రాంచరణ్, తరుణ్, రాజేష్, శ్రీనేతన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
- దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో ప్రజలతో ముఖాముఖి
- తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల వినతులు స్వీకరణ
- కాలనీల అభివృద్ధి సమస్యలపై సానుకూల స్పందన
- బోనాల ఉత్సవాలు, శుభకార్యాలకు ఆహ్వానం అందజేసిన నాయకులు
- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం



కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లో ఉన్న ఆయన కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు, మహిళలు, స్థానిక ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తాగునీరు, మౌలిక వసతులు, పారిశుధ్యం, రహదారులు, కాలనీల అభివృద్ధి తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న బోనాల మహోత్సవాలు, వివిధ శుభకార్యక్రమాలకు హాజరుకావాలని స్థానిక నాయకులు, కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సంతోషంగా స్వీకరించిన ఆయన, వీలైనంత మేరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు.

# ఆరోగ్యవంతమైన శిశువుకు తల్లి పాలే ఆధారం

**- అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలపై అవగాహన సమావేశం**



పరిగి, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర ) : పరిగి మండలం జాఫర్‌పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి తల్లి పాలు అందించే పోషక విలువలు, జననం అనంతరం తొలి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లి పాలనే అందించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, శిశు సంరక్షణపై కూడా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి, ఆయా, గ్రామ మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ ప్రత్యేక రెండో విడత డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం..!

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను విజయ్ కుమార్...!**

మహాదేవపూర్ ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి దోస్త్ ప్రత్యేక రెండో విడత డిగ్రీ ప్రవేశాల కోసం ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల కొరకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా రూ. 400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

అలాగే, గత విడతలో ప్రవేశం పొందిన విద్యార్థులకు తమ కోర్సు లేదా మార్చుకునేందుకు ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రభుత్వ సౌకర్యాలతో అందుబాటులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహాదేవపూర్లో చేరి తమ ఉన్నత విద్యను కొనసాగించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి.. లేదంటే సీఎం రాజీనామా చేయాలి: బీజేవైఎం

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం రాజకీయాలు చేయడం తగదని వారు విమర్శించారు. స్కాలర్‌షిప్‌ల జాప్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి అలస్యమైన స్కాలర్‌షిప్ విద్యార్థులకు ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని విస్మరించినట్లేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు రావాల్సిన అన్ని పెండింగ్ స్కాలర్‌షిప్‌లను ఎలాంటి ఆలస్యం లేకుండా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని



మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నాగదీప్ గౌడ్, రావుల పృథ్వీ, శ్యామ్, శ్రీనాథ్, మంజునాథ్, కిరణ్ కుమార్, వరుణ్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరగా, విద్యార్థుల హక్కులను పరిరక్షించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, స్కాలర్‌షిప్‌ల విడుదల వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## బిడ్డ బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే శ్రేయస్సు పాపిరెడ్డి గూడలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు

విజన్ ఆంధ్ర కేశంపేట 05 మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అంటూ పిలుపునిచ్చారు పుట్టిన మొదటి గంటలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని సూచించారు తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషక ఆహారాన్ని అందించడంతో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు ఒకటి నుంచి ఏడవ తారీఖు వరకు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాల వలన వ్యాధులను రక్షణ కలిగిస్తాయి దగ్గు జలుబు వ్యాధుల నుండి పరిరక్షిస్తాయి. సులభంగా జీర్ణం కావడం వలన శిశువు నాడి వ్యవస్థ మెదడు ఎదుగుదలకు సహకరిస్తాయని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తో పాటు ఆయాలు సుమతి లక్ష్మి గర్భిణీలు బాలింతలు తల్లులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

– సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్నశేఖర్

– తలారం ప్రాథమిక పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ

చేవెళ్ల, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని తలారం సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్నశేఖర్ కోరారు. మంగళవారం తలారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ లక్ష్మీప్రసన్నశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ప్రభుత్వ బడుల్లో విద్యార్థి కేంద్రీకృత బోధనతో పాటు మెరుగైన విద్య అందుతోందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామంలో ఈ ఏడాది ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభమైనందున నాలుగేళ్లు నిండిన చిన్నారులను అందులో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు రమేష్, గ్రామ కార్యదర్శి రోషన్, యువకుడు సురేష్, ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయుడు కృష్ణయ్య, ప్రీ ప్రైమరీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఉపాధ్యాయుల అంకిత భావానికి పట్టం

**- వంగ మహేందర్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి**

**- ప్రధానోపాధ్యాయుడు రామస్వామి గౌడ్‌కు సన్మానం**

నంగునూరు మండలం ఆగస్టు 4 విజన్ ఆంధ్ర : నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం,



పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా ఈ అరుదైన గౌరవం పాఠశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. విద్యతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ, విలువల బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే నంగునూరు పాఠశాలకు ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. ఈ పురస్కారం జిల్లాలోని ఇతర పాఠశాలలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, ఈ అవార్డు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు అందరి సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలతో పాటు పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఆర్టీయూ టీఎస్ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొని ప్రధానోపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ పురస్కారం నంగునూరు మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఆర్ టి యు నంగునూరు శాఖ అధ్యక్షులు శ్రీ ఎర్ర పార్థసారథి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర పార్థసారథి, రామస్వామి, ఒగులం రాజిరెడ్డి, భూపతి రెడ్డి, నరేశ్, కొత్తపల్లి రవి, జైపాల్ యాదవ్, సింగాబట్ల, రామరాజు,కోరే రాములు, మహేందర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు రూ.20 వేల క్రీడా సామగ్రి విరాళం

పరిగి, ఆగస్టు04(విజన్ ఆంధ్ర ): విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌కు సౌదీ అరేబియాలోని ఖాసిం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. శ్రీదేవి, ఆమె భర్త ప్రముఖ వ్యాపారవేత్త సురేష్ రూ.20 వేల విలువైన క్రీడా సామగ్రిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. శ్రీదేవి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. దాతలు అందజేసిన క్రీడా సామగ్రి ఈ నెల 16, 17, 18 తేదీలలో మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడనుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలను పాఠశాలకు తీసుకువచ్చిన పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు ముకుంద నాగేశ్వర్ ని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు కే. మల్లేష్, ఆచార్య బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మరణంలోనూ ఇద్దరికి చూపు

**- ఆదర్శంగా నిలిచిన మడిపెల్లి దుర్గయ్య..**

బెల్లంపల్లి, ఆగస్టు 4 విజన్ ఆంధ్ర: పుట్టెడు దుఃఖంలోనూ మానవత్వాన్ని చాటుతూ బెల్లంపల్లి పట్టణంలోని 34వ వార్డు హనుమాన్‌బస్తీకి చెందిన మడిపెల్లి దుర్గయ్య (85) కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకొచ్చారు. దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కళ్లను దానం చేయడంతో ఇద్దరు దృష్టి లోపం ఉన్నవారికి చూపు అందే అవకాశం కలిగింది.

34వ వార్డు కౌన్సిలర్ కొక్కుల రామూర్తి, డోలి సుకుమార్ నేత్రదానం విశిష్టతను కుటుంబ సభ్యులకు వివరించి అవగాహన కల్పించారు. వారి సూచనతో కుటుంబ సభ్యులు వెంటనే నేత్రదానానికి అంగీకరించారు. అనంతరం ఎల్.వి. ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొక్కుల రామూర్తి మాట్లాడుతూ, తీవ్ర విషాదంలోనూ సమాజానికి ఆదర్శంగా నిలిచే నిర్ణయం తీసుకున్న దుర్గయ్య కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ అవయవ, నేత్రదానాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మడిపెల్లి రాజేష్ కుమార్--మమత దంపతులు, అనసూర్య--



సత్యనారాయణ దంపతులు, పద్మతో పాటు కుటుంబ సభ్యులు నేత్రదానానికి సహకరించగా, స్థానికులు, ప్రజాప్రతినిధులు వారి సేవాభావాన్ని కొనియాడారు.

# కంపు కొడుతున్న బడి..

**కక్కలేక మింగలేక విద్యార్థులు..**

**- సమస్యను చిన్నచూపుగా చూసిన హెడ్ మాస్టర్**

**- విలేకరుల ప్రశ్నకు నిర్లిప్తంగా సమాధానం చెప్పిన హెడ్ మాస్టర్**



కుకునూరుపల్లి, ఆగష్టు 04,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండలం లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిసరాలు కంపు కొడ్తున్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడి వ్యవహారశైలి ప్రస్తుతం మండల పరిధిలో తీవ్ర చర్చకు దారి తీస్తుంది..విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో విద్య అందించాల్సిన పాఠశాల దుర్వాసనతో కంపు కొడుతోంది. పాఠశాల ఆవరణలో చెత్త పేరుకుపోవడం, మురుగు నీరు నిల్వ ఉండడం, మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది..మధ్యాహ్న భోజన సమయంలో కూడా దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణం వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నారు. ఈ విషయమై విలేకరులు ప్రధానోపాధ్యాయులు జానకి రామ్ రెడ్డి నీ ఆరా తీయగా విలేకరుల సమక్షంలోనే నాకు రావడం లేదే వాసనా మీకు వస్తుందా?? అని నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో షాక్ తిన్న విలేకరులు వెనుతిరిగి వెళ్ళిపోయారు. జిల్లా కలెక్టర్ రెండు సార్లు పాఠశాలను సందర్శించి, తీరు మార్చుకోవాలని చెప్పిన వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం..

## వర్షపు నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- దేవర సమతావెంకటరెడ్డి**

**- మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీ**

చేవెళ్ల, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు వర్షపు నీటి సంరక్షణ ప్రాధాన్యతను తెలుసుకొని కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన కల్పించాలని పురపాలక సంఘ చైర్‌పర్సన్ దేవర సమతావెంకటరెడ్డి సూచించారు. మంగళవారం చేవెళ్ల మోడల్ స్కూల్లో పురపాలక సంఘం కమిషనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్షపు నీటి సంరక్షణపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ మాట్లాడుతూ... ప్రతి నీటి బొట్టును సంరక్షించి భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే జల సంరక్షణపై అవగాహన పెంచుకొని తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీటి పొదుపు చర్యలను ప్రోత్సహించాలని కోరారు. కమిషనర్ బి. యాదగిరి మాట్లాడుతూ... వర్షపు నీటిని ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు..ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ నిర్వాహకులు ఉమేందర్ సింగ్, నరేందర్, పారిశుధ్య పరిశీలకుడు ప్రమోద్ రెడ్డి, పురపాలక సంఘ సిబ్బంది, ఇతర అధికారులు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుసంగి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

టేక్మాల్ ఆగస్టు 4: విజన్ ఆంధ్ర, టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం కుసంగి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ అమ్మవారులకు బోనాలు శివసత్తుల ఆటలతో డీజే సప్పులతో యువకుల డ్యాన్సులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, గ్రామ పెద్దలు మొగుల్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుంట సంగయ్య, ఉపాధ్యక్షులు కుంట వెంకయ్య, కార్యదర్శి తలారి అడివయ్య, ఎనగండ్ల మొగులయ్య, కుంట రవి,పెరట్ల లడ్డు,పిట్ల వెంకటేశం,కుంట దుర్గయ్య, పిట్ల యాదయ్య, మరాటి మచ్చేందర్, తలారి మైపాల్, పోల్కం శ్రీనివాస్, మరాఠీ సాయిలు, కుంట శ్రీశైలం,కుంట రాములు, పాల్గం రాజు, నాదుల పురం బాగయ్య, భూషణం,సంఘ సభ్యులు మరియు మహిళలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ వినూత్న నిరసన

**- భరత్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు అమ్మి, బస్తాలు మోసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" పేరుతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కూరగాయలు విక్రయించడం, కూరగాయల బస్తాలు మోయడం, రోడ్లు ఊడవడం వంటి పనులు చేశారు. అనంతరం మార్కెట్‌లోని వ్యాపారులు, కార్మికులు, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నిధులు లేకుంటే మేమే మార్కెట్‌లో కూరగాయలు అమ్ముతాం, బస్తాలు మోస్తాం, రోడ్లు ఊడుస్తాం, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వానికి అందిస్తాం, కానీ పేద విద్యార్థుల భవిష్యత్తుతో మాత్రం చెలగాటం ఆడొద్దు అని ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, వెంటనే బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ వ్యాపారులు, కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- పలు కాలనీల ప్రజల నుంచి వినతిపత్రాల స్వీకరణ
- రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్లపై ప్రధాన వినతులు
- అత్యవసర సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు
- మిగిలిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ
- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్న మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 ( విజన్ ఆంధ్ర ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని నియోజకవర్గ తొలి శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వినతిపత్రాలను మాజీ ఎమ్మెల్యేకు అందజేశారు. అలాగే పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి, కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ప్రజలు వినిపించిన సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ ఓపికగా విని, వాటి పరిష్కారంపై సానుకూలంగా స్పందించారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టగా, మిగిలిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే నా ధ్యేయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేఔట్ సైన్‌బోర్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

వాటర్ ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్‌కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేఔట్ సైన్‌బోర్డులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న దిల్‌కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధిలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం తోడైతేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు దిల్‌కుష్ నగర్‌లో తాగునీటి సరఫరాలో వాటర్ ప్రెషర్ తక్కువగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, దిల్‌కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ ముజీబ్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ హుస్సేన్, సభ్యులు మొహమ్మద్ జమీల్, మొహమ్మద్ కరీముల్లా, మొహమ్మద్ ఫారూఖ్, ఆంజనేయులు గౌడ్, మొహమ్మద్ తౌఫిఖ్, మొహమ్మద్ అజీమ్, ముఖ్తార్, రాజ్ కుమార్, మొహమ్మద్ ఫయాజ్, అజమాత్, హది, మొహమ్మద్ జాబేర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 472 ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జాలకు అడ్డుకట్ట

- ఎంఆర్ఓకు ఫిర్యాదుతో వెంటనే రంగంలోకి అధికారులు.. మూడు అక్రమ బేస్‌మెంట్‌ల తొలగింపు
- హౌసింగ్ బోర్డు కోసం కేటాయించిన 20 ఎకరాల భూమిని రక్షించాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి
-కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్
-హౌసింగ్ బోర్డు అధికారులతో కలిసి జాయింట్ సర్వే నిర్వహిస్తామని ఎంఆర్ఓ హామీ

దుండిగల్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర): సర్వే నంబర్ 472లో హౌసింగ్ బోర్డు కోసం కేటాయించిన సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి వెంచర్‌గా అభివృద్ధి చేస్తూ అమాయక ప్రజలకు ప్లాట్ల పేరుతో విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ ఆకుల సతీష్ దుండిగల్ మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) రాజేశ్వర్ రెడ్డికి మంగళవారం ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి, అక్రమ కబ్జాలను అరికట్టాలని ఆయన కోరారు. ఆకుల సతీష్ మాట్లాడుతూ, ఇదే ప్రభుత్వ భూమిపై 2024లో కూడా




అక్రమ కబ్జాల ప్రయత్నాలు జరిగాయని, అప్పట్లో రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారని గుర్తు చేశారు. అయితే అనంతరం భూమికి శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో కబ్జాదారులు మరోసారి రెచ్చిపోయి వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అమాయక ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, భూమికి శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎలాంటి కబ్జాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంఆర్ఓను కోరినట్లు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన దుండిగల్ ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డి రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన మూడు బేస్‌మెంట్‌లను తొలగించే చర్యలను ప్రారంభించారు. అలాగే హౌసింగ్ బోర్డు అధికారులతో కలిసి త్వరలో జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి హద్దులను ఖరారు చేసి, పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు ప్రారంభించిన దుండిగల్ ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డికి ఆకుల సతీష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు ఇదే విధమైన అప్రమత్తతతో వ్యవహరించాలని ఆయన కోరారు.

# నకిలీ ఎరువులపై ఉక్కుపాదం..

పరిగి, ఆగస్టు 3(విజన్ ఆంధ్ర ): జిల్లాలో నకిలీ, నాణ్యత లేని ఎరువుల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దోమ మండలంలో ప్రత్యేక ఎరువుల మండల టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్ తెలిపారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో తహసీల్దార్ (ఎంఆర్ఓ), ఎంపీడీవో, పోలీసు శాఖ నుంచి ఎస్‌హెచ్‌ఓ/ఎస్ఐ, వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి సభ్యులుగా ఉంటారు. బృందాలు ప్రతిరోజూ మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేస్తూ నకిలీ, నాణ్యత లేని, అనధికారిక ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉ ఒచనున్నాయి. డీఏపీ లేదా ఇతర రసాయన ఎరువులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. అక్రమంగా ఎరువులు విక్రయించే వ్యక్తులు, మధ్యవర్తులు, అనధికార విక్రయ కేంద్రాలపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (ఎఫ్ సివో ) మరియు ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం (ఈసి యాక్ట్ ) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని, రోడ్డు పక్కన లేదా మధ్యవర్తుల ద్వారా మార్కెట్ ధర కంటే తక్కువకు విక్రయించే ఎరువులను కొనుగోలు చేయవద్దని సూచించారు. అలాంటి ఎరువులు నకిలీవై ఉండే అవకాశముందని, వాటి వినియోగంతో పంట దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే ఈ నెల ఆగస్టు 6 నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే ఎరువుల బుకింగ్, విక్రయాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత ఉంటుందని పేర్కొన్నారు. రైతులు, ఎరువుల డీలర్లు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండి నకిలీ ఎరువుల విక్రయాలను అరికట్టడంలో అధికారులకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమం

బెల్లంపల్లి, ఆగస్టు 4 విజన్ఆంధ్ర : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డు నెం.2 ఇంక్లైన్ బస్తీ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాతా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి ముఖ్య అతిథిగా హాజరై గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పోషకాహారంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు గుడ్లు, బాలామృతాన్ని పంపిణీ చేశారు. శిశువు జన్మించిన తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించే ఉత్తమ ఆహారమని కౌన్సిలర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రభావతి, టీచర్లు శశిరేఖ, భారతి, మంగ, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు : మాజీ ఎమ్మెల్యే



చౌటకూర్ ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర):– పుల్కల్ మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022లో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలోనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి 48 మంది అర్హులైన పేద లబ్ధిదారులను ఎంపిక చేశారని గుర్తుచేశారు. ఇళ్లకు బ్లాకులు, డోర్ నంబర్లు కేటాయించి, పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఇళ్ల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు.ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం –– నేడు నిరుపయోగం ఇళ్లకు సిసి రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పించి పంపిణీ చేసే లోపే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పంపిణీ ఆలస్యమైందని క్రాంతి కిరణ్ వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా, చిన్నపాటి మరమ్మతులు చేసి పేదలకు ఇళ్లను అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఖరి వల్ల ఇళ్లు పాడైపోతుండటంతో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ధిదారుల జాబితా మార్పుపై ఆగ్రహం ఓటు బ్యాంకు రాజకీయం కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి, గతంలో అధికారులు రూపొందించిన అసలైన అర్హుల జాబితాను పక్కనబెట్టారని ఆరోపించారు. తమ అనుకూల వర్గాలకు ఇళ్లను కట్టబెట్టేందుకు నూతన జాబితాను సిద్ధం చేయడం దురదృష్టకరమన్నారు. నిజమైన పేదలను పక్కనపెట్టి ఆస్తులు, సొంత ఇళ్లు ఉన్నవారికి కేటాయించేందుకు కుట్ర పడుతున్నారని మండిపడ్డారు. అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దమెత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వం మరియు అధికారులను ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆందోల్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, పుల్కల్ గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్ రైస్ మిల్లులలో నమోదైన కేసులపై సమీక్ష

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ సాయి చైతన్య.**




నిజామాబాద్ ఆగస్టు04( విజన్ ఆంధ్ర) : సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) రైస్ మిల్లులలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి , స్వాధీనం చేసుకున్న ధాన్యం , బియ్యం , సంబంధిత రికార్డుల పరిశీలన , నిందితులపై తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు , మిగిలిన కేసుల విచారణ వేగవంతం చేయడం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్షించారు.సీ.ఎం.ఆర్ ధాన్యం , బియ్యం నిర్వహణలో పారదర్శకతను పాటించాలని , ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సివిల్ సప్లై శాఖ అధికారులు , పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి అవకతవకలు పునరావృతం కాకుండా నిరంతర తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్‌తో , జిల్లా సివిల్ సప్లై అధికారి ఎం శ్రీకాంత్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ , సిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్యతో ,తో హౌజిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ ప్రవీణ్ ,తో జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ అరవింద్ రెడ్డి ,తో రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయానంద్ గుప్తాతో , రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సెక్రటరీ వడ్డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలను తగ్గించండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

నిజామాబాద్ ఆగస్టు04 : (విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలో మంగళవారం ఆధ్వర్యంలో మాతృ మరణాలపై సమీక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎం సి హెచ్ సూపర్వైజర్లు ప్రతి గర్భిణీ స్త్రీ ని 12 వారాల లోపు నమోదు చేయడమే కాకుండా నాలుగు సార్లు వైద్యుల చేత పరీక్షించేలా చూడాలని ధనుర్వతము రాకుండా టీకాలు ఇప్పించాలని ఒకవేళ ఎవరైనా ప్రమాదకరమైన లక్షణాలున్నట్లయితే వారిని ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని ఎత్తు, బరువు, బీపీ, హెచ్ బి,రక్తహీనత మొదలగు పరీక్షలతో పాటు హైపర్ టెన్షన్, ప్లేట్లెట్స్ పరీక్షలు నిర్వహించి, నివారణ లో భాగంగా ముందస్తు ప్రసవ ప్రణాళిక రచించాలని తెలియజేశారు. సాధారణ ప్రసవాలకై తగు జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రమాదకరమైన లక్షణాల గర్భిణీ స్త్రీలను స్త్రీ వైద్య నిపుణులు ఉండే ఆసుపత్రులకు ప్రసవాలకై ప్రణాళిక రచించాలన్నారు. ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు ప్రసవానికి వెళు తున్నప్పుడు వారి వెంట తప్పకుండా వెళ్లాలని సాధారణ ప్రసవాలు



అయ్యే విధంగా వారికి తగు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మదర్ ఇన్ మదర్ అవుట్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫోన్ ద్వారా వారికి అందించే ఆరోగ్య సేవలను గుర్తించి నమోదు చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఎల్ఎంపీని మరియు ఈడీడీ లను కరెక్ట్ గా నమోదు చేయాలని అన్నారు. ఏ ఒక్క మాతృ మరణం జరగకుండా అన్ని విధాల కృషి చేయాలని, అనివార్య కారణాలవల్ల ఎక్కడైనా మాతృ మరణం సంభవిస్తే పూర్తి సమాచారాన్ని అంటే గర్భిణీ స్త్రీ ఇంటి నుండి బయలుదేరి ఎక్కడెక్కడ ఏ రకమైన చికిత్స తీసుకున్నది ఏ లక్షణాల కొరకై ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయబడ్డది, డాక్యుమెంటేషన్ వివరాలను సేకరించాలని ఆసుపత్రి స్థాయిలో ఆడిట్ ను మరియు సామాజిక స్థాయిలో ఆడిట్ ను నిర్వహించి మాతృ మరణాలు నమోదు ఫార్మాట్ నందు పూర్తి సమాచారాన్ని పొందుపరచాలని కోరారు. గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ద్వారా గాని లేదా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గాని లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వల్ల గాని,ఏ ఒక్క మాతృ మరణం జరగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమీక్షలో మాతృ మరణాలు జరిగిన మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , మాలపల్లి, సిరికొండ , గౌతమ్ నగర్, నుండి సిబ్బంది పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు , డాక్టర్ సికందర్ నాయక్ , ప్రొఫెసర్ డాక్టర్ ఉమ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి ఇందు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శాలిని , డాక్టర్ వనిత , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిఖరా ,ఎస్ వో రాజేశ్వర్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి. హెచ్. ఇలు గన్‌పూర్ వెంక టేశ్వర్లు, వివిధ పీహెచ్‌సీల నుండి వైద్యాధికారులు డాక్టర్ అర వింద్ , డాక్టర్ రాణా ప్రతాప్, డాక్టర్ శరత్చంద్ర, ఎం ఎల్ హెచ్ పిలు, పర్యవేక్షణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుచ్చయ్యపల్లి - ఆకనపల్లి రైతులకు ఊరట..!

**- ఆన్‌లైన్ పంట నమోదుకు సబ్ కలెక్టర్ ఆదేశాలు**



బెల్లంపల్లి, ఆగస్టు 4 విజన్‌ఆంధ్ర : బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి, ఆకనపల్లి గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న భూ రికార్డులు, పంట నమోదు సమస్యల పరిష్కారానికి బుచ్చయ్యపల్లి సర్పంచ్ జాడి మహేశ్వర్ మంగళవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌ను కలిసి రైతుల సమస్యలను వివరించారు. గోన వెంకట ముత్యాలరావుకు సంబంధించిన భూములు, పీపీ ల్యాండ్స్‌గా నమోదై ఉండటంతో రైతులు యూరియా, డీఏపీ, పొటాష్ వంటి ఎరువులను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోలేకపోతున్నారని, అలాగే సాగు చేసిన వరి, పత్తి పంటలను విక్రయించడంలో ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. విషయంపై వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ మనోజ్ జిల్లా వ్యవసాయ అధికారితో మాట్లాడి, రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను తక్షణమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే రైతులు యూరియా, డీఏపీ, పొటాష్ ఎరువులను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు కర్నాటక ఓదెలు, బుడిమె ఓదెలు, బండి మల్లేష్, సాగర్ల శ్రీను, శివకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

# దుండిగల్‌లో రూ.70 లక్షలతో యూజీడీ పనులకు శ్రీకారం

**కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎంఎస్ నిధుల మంజూరు**

**296వ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం**

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన**

**ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉ ంటాం : కొలన్ హన్మంత్ రెడ్డి**

**ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకుల భారీ పాల్గొనిక**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ గ్రామం, 296వ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక అడుగు పడింది. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎంఎస్ నిధుల నుంచి రూ.70 లక్షలు మంజూరు చేయించగా, ఆ నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, దుండిగల్ గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య, డ్రైనేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని యూజీడీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, దుండిగల్ గ్రామంతో పాటు 296వ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్, కావలి శశికుమార్, ఆకుల మధు, చిన్న ముత్యం రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఉదయ్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలి

**- అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ డిఈకి వినతి పత్రం అందచేత**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 4 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో వ్యవసాయానికి కనీసం పది గంటల విద్యుత్ కూడా సరఫరా చేయడం లేదని, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ హుస్నాబాద్ ప్రాంత అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం 18 గంటలు కాదు కదా ఇప్పుడు వ్యవసాయానికి కనీసం 10 గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని, ఇలా అయితే వ్యవసాయం ఎలా సాగు చేసేదని ప్రశ్నించారు. ఇప్పుడు విద్యుత్ కూడా పెద్దగా డిమాండ్ లేదని మరి వ్యవసాయానికి ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. విద్యుత్ కోతులతో వ్యవసాయం ముందుకు సాగడం లేదన్నారు. ఎన్నికల్లో 24 గంటలు ఉచిత నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహిస్తూ వెంటనే వ్యవసాయ రంగానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ రంగానికి నాణ్యమైన 18 అందించాలని లేకపోతే అఖిలపక్ష సమక్షంలో రైతులతో కలిసి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బీలు నాయక్, బీఎస్పీ, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బత్తుల శంకర్ బాబు, బొజ్జ హరీష్, వరయోగుల అనంతస్వామి, చిత్తారి శ్రీనివాస్, మారపల్లి సుధాకర్, యాస శ్రీనివాస్, మొగిలిపాక శ్రీనివాస్, రాఘవరెడ్డి వెంకటరెడ్డి, ఇరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల సమస్యలపై ఆరా

**- సభ్యత్వ సేకరణతో పాటు క్షేత్రస్థాయిలో పీఆర్టీయూ టీఎస్ ప్రత్యేక దృష్టి**



నంగునూరు మండలం ఆగస్టు 4 విజన్ ఆంధ్ర : సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని కేవలం నమోదుకే పరిమితం చేయకుండా, పాఠశాలల వద్దకే వెళ్లి ఉపాధ్యాయుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పీఆర్టీయూ టీఎస్ ప్రత్యేక చొరవ చూపుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మంగళవారం నంగునూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశమై వారి సేవా, విద్యా, పరిపాలనా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందని, ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని వంగ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సభ్యత్వ సేకరణకు ఉపాధ్యాయుల నుంచి మంచి స్పందన లభించిందని, సంఘం బలోపేతంతో ఉపాధ్యాయుల హక్కుల సాధనకు మరింత సమర్థంగా పని చేయగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు ఎర్ర పార్థసారథి, రామస్వామి, ఒగులం రాజిరెడ్డి, భూపతి రెడ్డి, నరేశ్, కొత్తపల్లి రవి, జైపాల్ యాదవ్, సింగాబట్టు, రామరాజు, కోరే రాములు, మహేందర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు..

**- ఆగస్టు 6 నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు**



పరిగి, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర ): నకిలీ, నాణ్యత లేని ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దోమ మండల టాస్క్‌ఫోర్స్ బృందం మంగళవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది.
ఈ తనిఖీల్లో రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసీల్దార్ (డీ.వై.ఎంఆర్ఓ) నర్సింహులు, ఎంపీడీవో గ్యామ, వ్యవసాయ శాఖ వ్యవసాయ అధికారి (ఏఓ) ప్రభాకర్ రావు, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.
తనిఖీల సందర్భంగా దుకాణాల్లో ఉన్న డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. అలాగే ఇన్వాయిస్‌లు, 'ఓ' ఫారమ్‌లను తనిఖీ చేసి ఎరువులు అధికారిక మార్గంలోనే సరఫరా అయ్యాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. అనధికారికంగా లేదా నకిలీ ఎరువులు విక్రయిస్తున్నారా అనే దానిపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఎరువుల శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 6, 2026 నుంచి దేశవ్యాప్తంగా ఎఫ్ ఎఫ్ ఎస్ (ఫేవర్క్ ఫర్ ఫర్టిలైజర్ సోర్స్) యాప్ అమల్లోకి వస్తుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కూడా అదే తేదీ నుంచి యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలు ఈ యాప్ ద్వారానే, క్యూ ఆర్ కోడ్ విధానంలో నిర్వహించబడతాయని వెల్లడించారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న రాష్ట్ర యూరియా యాప్ ఇకపై పనిచేయదని స్పష్టం చేశారు. ఇకపై మండల టాస్క్‌ఫోర్స్ బృందం ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ, నాణ్యత లేని ఎరువులు విక్రయించే అక్రమ వ్యక్తులు, మధ్యవర్తులపై కఠిన నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. అక్రమంగా ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు మరియు ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని, మార్కెట్ ధర కంటే తక్కువకు రోడ్డు పక్కన లేదా మధ్యవర్తుల ద్వారా విక్రయించే ఎరువులను కొనవద్దని సూచించారు. అలాగే ఆగస్టు 6 నుంచి అందరూ రైతులు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఎరువుల కొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని వ్యవసాయ శాఖ అధికారి సూచించారు.

## తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయండి

– కొట్టాల యాదగిరి

గజ్వేల్, 04 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సామాజిక న్యాయం, బడుగులకు రాజకీయ ప్రాతినిధ్యం లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన ఈ నెల 6న సరూర్‌నగర్, ఇండోర్ స్టేడియంలో తలపెట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు గజ్వేల్ నుండి 1000 మంది ముఖ్య కార్యకర్తలతో తరలి వెళ్తున్నట్లు హైకోర్టు న్యాయవాది, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి స్ఫూర్తితో టీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ ప్రతినిధులు హాజరుకానున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం ఆశించిన సామాజిక న్యాయం జరగలేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి వర్గానికి, వెనుక బడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిశేచడం ఈ సదస్సు ఏర్పాటు లక్ష్యమని అన్నారు. సంకల్ప సభతో పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని నిలదీస్తూ సామాజిక న్యాయం అమలు తదితర ప్రజల అభిప్రాయాన్ని పాలకుల దృష్టికి బలంగా తేనున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆకాంక్షించిన సామాజిక తెలంగాణ నిర్మాణమే సభ లక్ష్యమని, రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించే దిశగా ఈ సభా వేదిక అడుగులు వేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎల్ల నర్సింలు, శ్రీకాంత్, స్వామి, అమర్ సింగ్, చందు, ప్రసాద్, కుమార్, వెంకటేష్, అశోక్, రాజేష్, కిషన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుపై వ్యాఖ్యలు ఖండనీయం

### అద్దంకి దయాకర్‌పై పోలీసులకు ఫిర్యాదు

నంగునూరు మండలం ఆగస్టు 4 విజన్ ఆంధ్ర : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అద్దంకి దయాకర్ సామ రామ్ మోహన్ రెడ్డిపై రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ యువ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హరీష్ రావుపై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, అవి అవమానకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిపై తాంత్రిక పూజలు చేస్తున్నారని, రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం కోసం హరీష్ రావు విశేషంగా కృషి చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి కీలక కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగానికి సేవలందించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని, ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనగొని పరశురాములు, చింటు గౌడ్, సల్లారం రాజశేఖర్ రెడ్డి, కాటం వంశీ, ఆకుల రాజు, దువాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం నియంత్రణకు చర్యలు చేపట్టాలి..!

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య..
- సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్..



మరిపెడ,విజన్ ఆంధ్ర : ప్రభుత్వం బడ్జెట్ ఆదాయ పెంపుదల కొరకు మద్యం దుకాణాల తోపాటు బెల్టు షాపులను విపరీతంగా పెంచి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని మద్యం నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆగస్టు 4న మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో మద్యం వినియోగం ఏటా 6,7 శాతం పెరుగుతున్నట్టు గణంకాలు చెబుతున్నాయి, 2016 లో దుకాణాల వేలంపాట ద్వారా 12,706 కోట్ల ఆదాయం రాగా 2024 25 లో 39వేల 500 కోట్ల ఆదాయానికి పెంచుకున్నారు, మద్యం అమ్మకాలపై టాక్స్ ద్వారా మరో 40 వేల కోట్ల ఆదాయం వస్తుంది మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయల ఆదాయానికి అవకాశం కల్పించుకున్నారు, ఆరోగ్యాలు కాపాడుకోవాలని అడ్వర్టైజ్మెంట్లు ద్వారా ప్రచారం చేస్తూ మరోవైపు మద్యం వినియోగాన్ని పెంచుతున్నారు, లైసెన్స్ దుకాణాలే కాక గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా పార్సిల్స్ డోర్ డెలివరీ చేస్తూ గ్రామాల్లో ఏరులై పారేలాగా మద్యం కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు ఎం ఆర్ పి రేట్లకు మించి అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నారని వారన్నారు ఇంత నడుస్తున్న ఎక్సైజ్ శాఖ వారు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు ఉన్న చట్టాలను కూడా అమలు చేయడం లేదు ప్రజల ఆరోగ్యాన్ని గమనించి మద్యం అమ్మకాలు నియంత్రించాలని ప్రజల ఆర్థిక పరిస్థితికి నష్టం రాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, తూము విజయ్ కుమార్ ,పోలెపాక గణేష్, బయ్య సురేష్, అల్వాల ఏకమ్మ తదితరులు పాల్గొన్నారు,

# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో యువతకు అవగాహన సదస్సు



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) : క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల్లో క్రమశిక్షణ లక్ష సాధన మాదకద్రవ్యాల నివారణ మరియు బాధ్యతయుతమైన జీవనశైలి పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నుముక అని పేర్కొన్నారు విద్యార్థులు మాదకద్రవ్యాలకు డ్రగ్స్ పూర్తిగా దూరంగా ఉండాలని అవి వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అలాగే అవసరమైన మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి సోషల్ మీడియా మరియు ఇతర వ్యర్థమైన అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావించి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్య వ్యక్తిత్వం వికాసం పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యంపై పూర్తి ఏకాగ్రత కలిగి ఉండాలని కెరీర్ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు గెట్ యు పి ఎస్ సి ఎస్ ఎస్ సి ఆర్ ఆర్ బి బ్యాంకింగ్ పోలీస్ గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా సిద్ధమైతే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం సమయపాలన కష్టపడి చదవడం వంటి మంచి అలవాటును పెంపొందించుకొని సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖడ్గం శ్రీనివాస్ గారు హెడ్ కానిస్టేబుల్ శ్రీ విఘ్నేశ్వర్ గారు మరియు వారి బృందం షి టీం మరియు వివిధ భాగాల అధిపతులు అధ్యాపకులు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగ విద్యార్థులు ముఖ్య అతిథి అందించిన సూచనలు ఆసక్తిగా ఆలకించి వాటి తమ జీవితంలో ఆచరిస్తా మని ప్రతిజ్ఞ చేశారు...

# గిరిజనుల నాగరికతను ప్రపంచానికి చాటేలా కోటను తీర్చిదిద్దుతాం

- ఐటీడీఏ పీవో మంద మకరందు
- గోండు రాజుల చారిత్రాత్మక కోటను ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తాం



ఉట్నూర్, ఆగస్టు 04, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని చారిత్రాత్మక గోండు రాజుల కోటను సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఐ.ఏ.ఎస్. సందర్శించి పర్యాటక అభివృద్ధి అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోట పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, గోండు రాజుల చరిత్ర, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, గోండు రాజుల కోట గిరిజనుల గొప్ప చరిత్రకు, వారి వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గిరిజనుల నాగరికత, సంస్కృతి, వారసత్వాన్ని దేశ విదేశాల ప్రజలకు పరిచయం చేసే విధంగా కోటను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ప్రకృతి అందాలు, చారిత్రక ప్రాధాన్యత, గిరిజన సంప్రదాయాల సమ్మేళనంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు.

కోట పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నడక మార్గాలు, దిశా సూచిక బోర్డులు, విశ్రాంతి కేంద్రాలు, వీక్షణ స్థలాలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గోండు రాజుల చరిత్రను వివరించే సమాచార కేంద్రం, గిరిజన సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, గిరిజన కళాకారులు, హస్తకళాకారులు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పించడంతో పాటు స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గిరిజన వారసత్వాన్ని పరిరక్షిస్తూ ఆధునిక పర్యాటక సదుపాయాలను సమన్వయం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గోండు రాజుల కోట అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనుల చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ఐటీడీఏ అన్ని విధాలుగా కృషి చేస్తుందని ప్రాజెక్టు అధికారి మంద మకరందు స్పష్టం చేశారు.



## పందిళ్ళ గ్రామంలో బాలల గ్రామసభ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బాల గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల అభిప్రాయాలు,వారి అవసరాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన సూచనలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధిలో పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని సర్పంచ్ రమేష్ తెలిపారు. అనంతరం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం నిర్వహించారు. విద్యార్థులలో సమానత్వం ఐక్యత మరియు ఆత్మీయతను పెంపొందించేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అక్రమ కేసులకు భయపడేది లేదు'

**- డాక్టర్ రాజా రమేష్**



మందమర్రి, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం,పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణకు తనకు మధ్య జరిగిన వాగ్వాదంలో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించకుండానే తనతో పాటు ఐదుగురు సాక్షులపై కేసులు పెట్టడం బాధాకరమన్నారు. మంగళవారం స్థానిక సూపర్ బజార్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజా రమేష్ మాట్లాడారు. చైర్ పర్సన్,కౌన్సిలర్లకు కనీస విలువ ఇవ్వకుండా వ్యవహరిస్తున్న క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణపై త్వరలోనే మున్సిపల్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న కమిషనర్ ను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కంభగోని సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,గడ్డం రాజు,బొమ్మ భూమయ్య గౌడ్,ఆర్నె సతీష్,కొండ కుమార్,సతీష్,చంద్ర కిరణ్,లక్ష్మీ కాంత్,మహేష్,రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు లేక ఇబ్బందులు..

**- కౌన్సిలర్ చొరవతో తాత్కాలిక రహదారి**

బెల్లంపల్లి, ఆగస్టు 4 విజన్ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డులో రహదారి లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తాత్కాలిక పరిష్కారం లభించింది. కౌన్సిలర్ బెడ్డల సౌజన్య చొరవతో స్వంత నిధులతో మొరం పోయించి, మున్సిపల్ జేసీబీ సహాయంతో రహదారిని చదును చేయించినట్లు బి ఆర్ ఎస్ నాయకులు బెడ్డల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, 3వ వార్డులో శాశ్వత సీసీ రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి త్వరలోనే శాశ్వత రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించి జేసీబీని పంపించిన మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్‌కు 3వ వార్డు ప్రజల తరఫున కౌన్సిలర్ బెడ్డల సౌజన్య, బి ఆర్ ఎస్ నాయకులు బెడ్డల విజయ్ కుమార్ ధన్యవాదములు తెలిపారు.

# నిరుపేద మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

నంగునూరు, ఆగస్టు 4 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు దేవులపల్లి కట్ట ఎల్లయ్య అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నంగునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఈ విషయాన్ని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కోల రమేష్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కుల పెద్దలు, స్థానికులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నంగునూరు



గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి ఐలయ్య, దేవులపల్లి పెద్ద భూమయ్య, కుల అధ్యక్షుడు రాజేందర్, కట్ట నరేష్, కొమ్మన బాలరాజు, దేవులపల్లి నర్సింగరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం



**- గ్రౌండ్ బస్తీ అంగన్వాడీ లో తల్లిపాల వారోత్సవాలు**

బెల్లంపల్లి, ఆగస్టు 4 విజన్ఆంధ్ర : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డు గ్రౌండ్‌బస్తి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ ప్రభావతి తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు వివరించారు.

పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనురాధ, ఆయా ప్రవంతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, ముత్యాలు, పరమేశ్వరి, అలాగే తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.. కార్యక్రమంలో పాల్గొన్న వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి



అందోల్ ఆగష్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య , వట్ పల్లి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి పాల్గొని చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి, సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారం తగ్గించడంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ప్రజలకు ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ , కాయిదంపల్లి సర్పంచ్ రేణుక , గాండ్ల భాయ్ సర్పంచ్ తాండ శంకర్ ,ఎస్సీ సెల్ జిల్లా ఉప అధ్యక్షుడు బసన్న గారి బలరాం,డి సి సి మెదక్ జిల్లా కార్యదర్శి బాల్ కిషన్,చిల్వర్ సర్పంచ్ శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సదానందం ఆయా గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాలకవర్గం తీర్మానం లేదు టెండర్ లేదు లాలీపాప్ లైటింగ్ బోర్డు ఏర్పాటు?

**అడ్వర్ టైజ్ మెంట్ టెండర్లపై విచారణ జరిపించాలి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారిలో టెండర్ లేకుండా లాలీపాప్ లైటింగ్ బోర్డ్స్ ఏ విధంగా జరిగిందో అడ్వార్ టైజ్ మెంట్ టెండర్లపై విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులకు తెలియకుండానే పాలకవర్గం తీర్మానం లేకుండానే లైటింగ్ బోర్డ్స్ ఏర్పాటు చేస్తున్నారని,నోటిఫికేషన్ లేదు టెండర్ పిలువలేదు మున్సిపల్ ఆదాయానికి గండికొడుతూ ఏ విధంగా జరిగిందని ప్రజలకు అధికారులు తెలుపాలని,జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మరియు టెండర్ ని రద్దు చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.హుస్నాబాద్ మునిసిపల్ లో హైవే డివైడర్ల మధ్యలో సుందరీకరణతో పాటు అడ్వర్టైజ్మెంట్స్ అనగా బోర్డులు మధ్యలో టెండర్ విధానంలో ఏఈ మరియు మున్సిపల్ కమిషనర్ సమక్షంలో జరగవలసి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా కమీషనర్ గాని ఇంజనీరింగ్ ఏఈ అధికారి గాని తెలవకుండా టెండర్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందన్నారు. ఈ టెండర్ విధానం పై జిల్లా కలెక్టర్ మరియు మునిసిపల్ ఇంచార్జ్ అసిస్టెంట్ కలెక్టర్ వెంటనే విచారణ జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంతోపాటు టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. లేకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనతో పాటు నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.



## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

మందమర్రి, ఆగస్టు 4 ( విజన్ ఆంధ్ర) : అబ్దుల్ మాజిద్ 63 వ జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని 40 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్ సయ్యద్ అఫ్జల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అబ్దుల్ మాజిద్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు సయ్యద్ అఫ్జల్ (లాడెన్).

## కొయ్యూరులో ఉచిత వైద్య శిబిరం


**- కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**

**- 89 మందికి వైద్య పరీక్షలు**

మల్హర్, ఆగస్టు 04 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామంలో గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది సేవలు అందించారు. గ్రామానికి చెందిన 89 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.బాధితులకు బీపీ, షుగర్, డెంగ్యూ, మలేరియా, సికిల్ సెల్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుజయ్ కిరణ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు , హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సంకల్ప సభను విజయవంతం చేయండి బాపు మల్ శెట్టి

నారాయణఖేడ్ ఆగష్టు 4 (విజన్ ఆంధ్ర ) : నారాయణఖేడ్ ఆగస్టు 6న తెలంగాణ రక్షణ సేన ఎ్ా పార్టీ అధినేత కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ఈనెల 6న తేదీన హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సామాజిక సంకల్ప సభ వాల్ పోస్టర్ ను మంగళవారం నారాయణఖేడ్ వారి స్వగృహంలో ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రక్షణ సేన ఎ్ా పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జ్ బాపు మల్ శెట్టి మాట్లాడుతూ తెలంగాణ సామాజిక న్యాయం సాధన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణే తెలంగాణ రక్షణ సేన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆగస్టు 6న జరిగే సామాజిక సంకల్ప సభకు నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు యువతులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమయ్య ముదిరాజ్, మాణిక్యం ముదిరాజ్, ప్రశాంత్ ,నాగిరెడ్డి ,ఆరిఫ్, పండరి ముదిరాజ్, సంగమేశ్వర్ చారి, మోహన్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# పరిగిలో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

**-డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు భద్రత పునరుద్ధరించాలని డిమాండ్**



పరిగి, ఆగస్టు04 (విజన్ ఆంధ్ర ) : మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని పునరుద్ధరించి, పూర్తి స్థాయి భద్రతను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పరిగి పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు, పరిగి నియోజకవర్గ నాయకుడు మంచన్‌పల్లి ఆనంద్ అధ్యక్షతన కొడంగల్ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ దేశానికి విశిష్ట సేవలందించిన వ్యక్తికి భద్రతాపరమైన ముప్పులు ఉన్నప్పటికీ భద్రతను తగ్గించడం, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని తొలగించడం ఆందోళనకరమని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్నారనే కారణంతో భద్రతను తగ్గించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని ఆరోపించారు. డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు వెంటనే బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని పునరుద్ధరించి, పూర్తి స్థాయి భద్రతను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ విజయ్ ఆర్య క్షత్రియ, పట్టణ అధ్యక్షుడు అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద్ అశోక్, కౌన్సిలర్లు జాక్ రవి, మీడిగడ్డ శ్రీనివాస్, ఆన్యం అంజనేయులు, నరేష్, మీర్ తాహెర్, ఎదిరే కృష్ణ, పూడూరు మండల నాయకులు దేవనోని గూడెం వెంకటయ్య, మండల ఉపాధ్యక్షుడు రాయిస్ ఖాన్, తొండపల్లి సర్పంచ్ కృష్ణ, చిట్యాల సర్పంచ్ రాజు, సైదుపల్లి రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, యువ నాయకుడు రఘువీర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాటిగూడ అభివృద్ధికి సంకల్ప గ్రామసభ

**- మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం**

**- సర్పంచ్ మడావి వెంకటేష్**



బెల్లంపల్లి ఆగస్టు 4 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం తాటిగూడ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా జిపిపిఎఫ్టి, జీపీసీసీ సంకల్ప గ్రామసభను మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు గ్రామసభలు కీలక వేదికగా నిలుస్తాయని సర్పంచ్ మడావి వెంకటేష్ అన్నారు. గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, హరితహారం వంటి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని స్పష్టం చేశారు. ఈ గ్రామసభలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, ఉపసర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి, శ్యామ్ శేఖర్, వార్డు సభ్యులు గుండవెని శేఖర్, విఓఏ రోడ్డ పద్మ, బుర్ర ప్రకాష్ గౌడ్, మడావి రాజేష్, వెలాది అర్జున్, మడావి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అభివృద్ధి ప్రణాళికలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# వాజ్పాయ్ నగర్‌ను ముంచెత్తిన వరద...

- అధికారుల నిర్లక్ష్యానికి బస్తీవాసుల బలి!
- అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల పనులతో జలమయం అయిన కాలనీలు
- వర్షపు నీరు నిలిచిపోవడంతో నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు
- పూర్తిగా దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థతో మరింత తీవ్రంగా సమస్య
- నెలలుగా పూర్తి కాని అభివృద్ధి పనులపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- మధ్యతరగతి కుటుంబాల దైనందిన జీవనానికి తీవ్ర అంతరాయం
- రెండు, మూడు గల్లీలకే పరిమితమైన రోడ్లు... మిగతా వీధులు బురదమయమే

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వాజ్పాయ్ నగర్‌లో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్ల నిర్మాణ పనులు బస్తీవాసులకు శాపంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న మధ్యతరగతి కుటుంబాలు నిత్యజీవితాన్ని కొనసాగించడమే కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సీఎంసీ అధికారులు నెలల క్రితం రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ కేవలం కొన్ని గల్లీల్లో మాత్రమే పనులు పూర్తి చేసి, మిగిలిన వీధులను అర్ధాంతరంగా వదిలేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పలు గల్లీలు చెరువులను తలపించేలా మారాయి. ఇక ఇప్పటికే దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవడంతో వర్షపు నీరు, మురుగునీరు కలిసి రోడ్లపైనే నిలిచిపోతోంది. దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల విజృంభణ పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు ప్రతి రోజూ నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, ఇతర వాహనాలు కూడా కాలనీలోకి రావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని బస్తీవాసులు వాపోతున్నారు. అధికారులు ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి, నిల్వ ఉన్న వరదనీటిని తొలగించాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యాల కంటే నిర్లక్ష్యమే ముఖ్యమా? అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

## చిన్నతూండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి

మల్హర్, ఆగస్టు 04 విజన్ ఆంధ్ర : మండలంలోని చిన్నతూశీడ్ల గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ గడ్డం క్రాంతి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, యూత్ అధ్యక్షులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 11వ వార్డులో ఉచితంగా చెత్త బుట్టల పంపిణీ



గజ్వేల్, 04 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. పరిశుభ్రమైన వార్డు నిర్మాణమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భవాని కర్ణాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ప్రతిరోజూ వచ్చే మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా పూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి, అమరేందర్ శర్మ, పర్శరాములు, కనక రాజు, జమీల్, మున్సిపల్, వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం

- అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి
- ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్

మల్హర్, ఆగస్టు 04 విజన్ ఆంధ్ర : మండలంలోని మల్లారం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, ఉపసర్పంచ్ పురుషోత్తమరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు తొలి టీకాలా పనిచేసి, రోగ నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు, తేనె వంటి ఇతర పదార్థాలు అస్సలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఆరు నెలల తర్వాత ఇంట్లో



తయారు చేసిన పౌష్టికాహారాన్ని అలవాటు చేస్తూనే, రెండేళ్ల వయసు వచ్చే వరకు తల్లిపాలను కొనసాగించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తిరుపతి, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సాయి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, తల్లులు మరియు చిన్న పిల్లలు పాల్గొన్నారు.

# దోసపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ దత్తు.....

నారాయణఖేడ్ ఆగష్టు 4 (విజన్ ఆంధ్ర ):దోసపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని దోసపల్లి గ్రామ సర్పంచ్ "మనూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బిరాదర్ దత్తు అన్నారు సోమవారం దోసపల్లిలో శివాలయం ఆవరణలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పూజలు నిర్వహించి సిసి రోడ్ పనులను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ దత్తు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు పార్టీలకతంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తోడ్పాటున అందించాలని పేర్కొన్నారు ఎంపీ సురేష్ కుమార్ సెట్ కార్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ రజనీకాంత్. పంచాయతీ కార్యదర్శి బాలు. లింగం పటేల్. బసన్న. నారాయణ. అశోక్. కుశప్ప. అశోక్ డీలర్. సత్యనారాయణ. ఈరన్న. గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు



# పోచమ్మతల్లి ఆలయం వద్ద సామూహిక హోమం

జన్నారం, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) : పోచమ్మతల్లి ఆలయం వద్ద గ్రామస్తులు సామూహిక హోమం నిర్వహించారు. జన్నారం మండలంలోని కలమడు గు గ్రామంలో పోచమ్మతల్లి ఆలయ నిర్మాణం విగ్ర హ ప్రతిష్ట జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భం గా మంగళవారం రోజున గ్రామస్తులు హోమా కార్య క్రమం నిర్వహించినట్లు గ్రామసర్పంచ్ బొంతల నా గమణి మల్లేష్ తెలిపారు. పూజారి రాజ నరేంద్ర శ ర్మ ఆధ్వర్యంలో హోమా కార్యక్రమాలు నిర్వహించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదా లు స్వీ కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగన్న, వార్డు సభ్యులు రవి , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజన్న , గ్రామ పెద్దలు గట్టు మల్లేష్ రాజేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు



# గౌడన్నా చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

- ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ లచ్చగౌడ్

జన్నారం, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) : గౌడన్నల చైతన్య బస్సు యాత్రను గౌడ కులస్తులు విజయ వంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మంచి ర్యాల జిల్లా కన్వీనర్ లచ్చగౌడ్ పిలుపునిచ్చారు .మంగళవారం రోజునజన్నారం మండలకేంద్రంలో పలువురు గౌడ నాయకులతో కలిసి గౌడన్నల చై తన్య యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లచ్చ గౌడ్ మాట్లాడుతూ పెట్టుబడు దారు విధానం, కార్పొరేషన్ శక్తుల విస్తరణ కారణం గా నేడు గ్రామీణ ప్రాంతాల్లో అనేక సాంప్రదాయ వృత్తులతో పాటు, గౌడ వృత్తి కూడా సంక్షోభంలో పడిందని అన్నారు. వృత్తిపట్ల సామాజిక గౌరవం తగ్గడం, ప్రమాదాల బారిన పోవడం, అమ్మకాలపై ఉన్న కాంక్షల కారణంగా గీత కార్మికుల సంఖ్య రో జురోజుకు క్షీణిస్తుందని తెలంగాణలో ప్రకృతి సిద్ధం గా పెరిగిన తాటి చెట్లు దాదాపు ఒక కోటి వరకు ఉన్నాయని పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా లక్షలాదిమంది గీత కార్మికులకు జీవనోపాధి కల్పి స్తున్నాయి తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం గీత



కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి రక్షించాలని అదే విధంగా పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియో చెల్లించా లని వృత్తి చేసే గీతా కార్మికులకు కాటమయ్య రక్ష ణ కవచం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన గౌడన్నా చైతన్య బస్సు యాత్ర ఆగస్టు 02 మహ బూబాబాద్ లో ప్రారంభమై ఆగస్టు 14 మంచిర్యా ల జిల్లా జన్నారం మండలానికి చేరుకుంటుందని, ఈ యాత్ర విజయవంతం కోసం గౌడన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, బాలసాని శ్రీనివాస గౌడ్, రమేష్ గౌడ్, సంటే గౌడ్, నర్స గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన పట్వారీ శశిధర్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని "పి.జె.ఆర్ నగర్" కాలనీలోని శివాయలం గుడి వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్ నందు జరుగుతున్న "సర్" ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ సందర్శించారు.

ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ, "ఎన్నికల కమిషన్"చేపట్టిన సర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటురు తప్పనిసరిగా, "బిఎల్ఓలు" అందజేసిన ఎమ్యూనరేషన్ ఫారంలో వారి పూర్తి వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు.నమోదు చేసుకొని ఓటర్లకు ఇదొక మంచి అవకాశం, ప్రభుత్వం గడువు పొడిగింపు చేసినందుకు గాను నమోదు చేస్కోనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సర్ ఒక సాధారణ ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ. ఇది మీ ఓటు హక్కును తీసివేయడానికి కాదు,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు సరైన వివరాలతో ఓటరు జాబితాలో ఉండేలా చేయడమే దీని ఉద్దేశ్యం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్ర వాసు, మహేష్, బాబ్జి టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణకు పకడ్బందీ చర్యలు

చేవెళ్ల, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. మంగళవారం చేవెళ్లలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, అభ్యంతరాల పరిశీలన తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారుల దృష్టికి పలు విషయాలను తీసుకొచ్చారు. వారి సూచనలు, అభిప్రాయాలను నమోదు చేసుకున్న అధికారులు నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నా, అర్హత ఉన్నప్పటికీ ఎవరి పేరు నమోదు కాకపోయినా సంబంధిత ఆధారాలతో అధికారులను సంప్రదించాలని ఆర్డీవో సూచించారు. అటువంటి అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని చెప్పారు. మరణించిన వ్యక్తుల పేర్లను ధ్రువీకరణ అనంతరం జాబితా నుంచి తొలగించడంతో పాటు ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఓటరు



జాబితా సవరణపై ఎలాంటి అపోహలు,ఆందోళనలు అవసరం లేదని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని పార్థసింహారెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్, కమిషనర్లు యాదగిరి, యోగేష్, జాకీర్ అహ్మద్, తహసీల్దార్ కృష్ణయ్య, నాయకులు వెంకటరెడ్డి, ఆగిరెడ్డి, అనంతరెడ్డి, ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 కోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**మహాదేవపురం డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**- బతుకమ్మ బండ, కైసర్‌నగర్ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం.**

**- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య**

**- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు**

**-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్, మహాదేవపురం డివిజన్ పరిధిలో బతుకమ్మ బండ ప్రాంతంలో రూ. 80 లక్షలు, కైసర్‌నగర్‌లో రూ. 1.20 కోట్ల వ్యయంతో మొత్తం రూ. 2 కోట్ల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్ల సౌకర్యం లేక ప్రతి వర్షాకాలంలో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. గత పాలనలో నియోజకవర్గ అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బుచ్చిరెడ్డి, తౌసిఫ్, పూలమ్మ, ప్రసాద్, నరేందర్ రెడ్డి, జమీల్ పాషా, పరమేశ్వర్ పంతులు, సంగయ్య, మహేష్ రెడ్డి, రాములు, జబ్బర్, రసూల్, ముక్తార్ భవానీ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో రేపు బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్




చౌటకూర్ ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (సుల్తాన్‌పూర్) లో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన తొలి సంవత్సరం బీటెక్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం ఆగస్టు 5న ఉదయం 11 గంటలకు ఓరియెంటేషన్ డే కార్యక్రమం నిర్వహించనున్నారు.కళాశాల ఆవరణలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగే ఈ సదస్సులో విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, అకడమిక్ నిబంధనలు, క్యాంపస్ సౌకర్యాలు, విద్యార్థి సేవలు మరియు భవిష్యత్తు అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు.

ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్య అతిథులు, ఇతర ప్రముఖుల వివరాలను ఈరోజు సాయంత్రానికి వెల్లడించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమాన్ని కవర్ చేయాల్సిందిగా మీడియా ప్రతినిధులను కళాశాల యాజమాన్యం కోరింది.

# చక్రియాల్‌లో హరితహారం వన మహోత్సవం ఘనంగా నిర్వహణ మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి – ఎంపీడీవో కే. శంకర్

చౌటకూర్ ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలం చక్రియాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయం సమీపంలో మంగళవారం హరితహారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ రాజశేఖర్, ఎంపీఓ సువర్ణ, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ గంగారం, ఉప సర్పంచ్ నార్సింగి మొగులయ్య, వార్డు సభ్యులు తుంగె శ్రీశైలం, శ్రీనివాస్, మన్నె మొగులయ్య, మాజీ ఎంపీటీసీ పందరి, సత్యనారాయణ, విష్ణువర్ధన్‌తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## హుస్నాబాద్ కోర్టు ముందు న్యాయవాదుల నిరసన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 4 : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ న్యాయవాదిపై జరిగిన హత్య తీవ్రంగా ఖండిస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు వెళ్తున్న న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కొల్లాపూర్ అడ్వకేట్ ని హత్య చేసిన దుండుకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదుల భద్రత కు ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పురాణా వృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. నిందితులపై వేగవం తమైన విచారణ జరిపి బాధిత కుటుంబానికి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ల శ్రీనివాస్ రెడ్డి,సాయిని మల్లేశం, కన్నోజు రామకృష్ణ, సగం మహారాజ్, డి. ప్రవీణ్, జె.రవీందర్,జాల జోతికుమార్,ఎస్.అశోక్, పి.దేవదాస్, బి.అరుణ్, విశ్వతేజ,సుమతి, ప్రియా, ప్రవీణ్, మచ్చర ఐలేష్ పాల్గొన్నారు.

## ఓసీపీ డేంజర్ జోన్ బాధితులకు పూర్తి స్థాయి న్యాయం చేయాలి

**- ఆర్‌డీఓకు వినతిపత్రం అందజేసిన తాడిచర్ల సర్పంచ్**



మల్హర్, ఆగస్టు 04 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టిజిజెన్కో ఓపెన్ కాస్ట్-1గని కి డేంజర్ జోన్ పరిధిలో ఉన్న గృహాలు కోల్పోతున్న స్థానిక కుటుంబాలకు సమగ్ర విచారణ ద్వారా పూర్తిస్థాయి న్యాయం, పునరావాసం కల్పించాలని తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి కాటారం ఆర్‌డీఓ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ ఓసిపి బ్లాక్ 01 గని తవ్వకాల పరిధిలో తరతరాలుగా నివసిస్తున్న అనేక కుటుంబాలు నేడు ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సాంకేతిక, సామాజిక సమస్యల వల్ల అర్హులైన స్థానికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, అధికారులు ప్రత్యేక విచారణ జరిపి నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదు లేని ఇళ్లకు, వంశపారంపర్యంగా నివసిస్తున్న కుటుంబాలకు ఎలాంటి ఆస్తి నష్టం కలగకుండా పూర్తి పరిహారం అందించాలన్నారు. స్థానికంగా ఉండే ఒంటరి మహిళలు, వితంతువులకు మానవీయ కోణంలో ప్రాధాన్యతనివ్వాలని, బతుకుదెరువు కోసం తాత్కాలికంగా వలస వెళ్లిన వారిని కూడా స్థానికులుగానే పరిగణించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

రోగులకు మెరుగైన సేవలు అందించాలి: ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆనంద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవల అమలు తీరును సమీక్షించారు.

సందర్శన సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఔట్ పేషెంట్ ఓ పి సేవలు, గర్భిణీ స్త్రీలు శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, ఔషధ నిల్వలు, ల్యాబొరేటరీ సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు పట్టికలు, శుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఫార్మసీ, ఆరోగ్య కేంద్ర మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల నాణ్యతపై ఆరా తీసి, మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం వైద్యాధికారి ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎదురవుతున్న కొన్ని పరిపాలనా, మౌలిక సదుపాయాల సంబంధిత అంశాలను వైద్యాధికారి డా. కె. ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని శ్రద్ధగా విన్న ఆయన, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



గతంలో ఇదే శ్రీరంగవరం పీహెచ్‌సీలో వైద్యాధికారిగా సేవలందించిన డా. కె. ఆనంద్, నేడు జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారిగా తిరిగి తమ కేంద్రాన్ని సందర్శించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన సేవా దృక్పథం, సిబ్బందితో కలిసిమెలిసి పనిచేసే తీరును గుర్తుచేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. డా. ఆనంద్ కూడా తనకు శ్రీరంగవరం పీహెచ్‌సీతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# తాండూర్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం.

**–బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్**

తాండూరు ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) తాండూర్ నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఇటీవల ఎన్నికైన సందర్భంగా, బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభ ప్రద్ పటేల్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం విద్యాబోధన మాత్రమే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, కుటుంబ బాంధవ్యాల ప్రాముఖ్యతను కూడా బోధించాలని సూచించారు. సమాజానికి బాధ్యతాయుతమైన, విలువలతో కూడిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రతి విద్యాసంస్థ కృషి చేయాలని, విద్యార్థుల మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు మోహన్ కృష్ణ గౌడ్, గౌరవ అధ్యక్షుడు కీర్తి శర్మ, ఉపాధ్యక్షుడు అబ్దుల్ వహీద్, కార్యదర్శి



వెంకటేశం, సంయుక్త కార్యదర్శి సునీత, కోశాధికారి రమేష్ గౌడ్, సలహాదారు సోహెల్ ఉద్దీనులను శుభ ప్రద్ పటేల్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ ట్రస్ట్ సభ్యులు భాను, మహేష్, శేఖర్, సాయి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య

లక్షెట్టిపేట ఆగస్టు, 4 ( విజన్ ఆంధ్ర ) ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల విద్యాధికారి శైలజ , మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి , సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాళ్లతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ముల్కలగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమీప ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తాత్కాలికంగా తరలించిన



చర్యను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులను తరలించిన సమీప ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రతికూల పరిస్థితులలోనూ విద్యా బోధన నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో ఎలాంటి ఆందోళన లేకుండా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, గ్రంథాలయ వినియోగం, క్రమబద్ధమైన బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొనేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలలు గడిచినా పూర్తికాని విద్యుత్ పనులు

**- పంచరాయి తండాలో కనెక్షన్ కోసం ఎదురుచూపులు**

వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు04(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా కేంద్రంలోని మండలంలోని మాల్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పంచరాయి తండాలో విద్యుత్ పనులను త్వరగా పూర్తి చేసి, కనెక్షన్ ఇవ్వాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. తండాకు చెందిన భానోత్ వెంకటి, వెంకన్నఏమిట్టు ల ఇంటి వద్ద విద్యుత్ సరఫరా కోసం అధికారులు మూడు నెల క్రితమే స్తంభాలను ఏర్పాటు చేశారు. అయితే స్తంభాలు నాటి మూడు నెలలు గడుస్తున్నా, వాటికి ఇంకా కరెంట్ వైర్లు వేయలేదు.

దీనితో పాటు, మిట్టు ఇంటి పక్కనే ప్రమాదకరంగా ఉన్న మెయిన్ విద్యుత్ తీగలను (సప్లై వైర్లను) సరిచేయడానికి అధికారులు మరో రెండు అదనపు స్తంభాలను కూడా అక్కడే ఉంచారు. కానీ ఆ పనులను కూడా ప్రారంభించకుండా అలాగే వదిలేశారు. మూడు నెలలుగా స్తంభాలు వేసి ఉన్నప్పటికీ, తదుపరి పనులు ముందుకు సాగకపోవడం లేదు

ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పంచరాయి తండాలోని భానోత్ వెంకటి ఇంటి వద్ద నాటిన స్తంభాలకు వెంటనే వైర్లు వేయడంతో పాటు, మెయిన్ తీగలను సరిచేయడానికి తెచ్చిన మిగతా రెండు స్తంభాలను కూడా అమర్చి, త్వరగా విద్యుత్ సరఫరాను ప్రారంభించాలని తండా ప్రజలు కోరుతున్నారు.

# పకడ్బందీగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

**- పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా**

**- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం**

పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించాయి. నియామక ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు (జవర్వం అబ–వతీవర్ం) ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్ కు సంబంధించి నియామక ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నియమ నిబంధనలను అనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియలలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నియామక పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ అత్యవసర సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన..!

**- కుప్పానగర్‌లో తల్లిపాల వారోత్సవాలు**

జహీరాబాద్ ఆగస్టు 04 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి వాటి ప్రయోజనాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. నవజాత శిశువులకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి లభిస్తాయని వివరించారు. తల్లిపాలు తల్లి--బిడ్డల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా అన్నప్రాశన, సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలితకుమారి, రాధాబాయి, గ్రామ సర్పంచ్ రాజ్‌కుమార్, వివిధ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై దశలవారీ పోరాటం

**- ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడుఎడబోయినశ్రీనివాస్ రెడ్డి**

అక్కన్నపేట ఆగస్టు 4 విజన్ఆంధ్ర : ఆగస్టు 7న పాఠశాలల్లో నిరసనలు, ఆగస్టు 12,13 న మండల కేంద్రాల్లో మెమోరాండంలు, 19 న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, పిఆర్సీ ప్రకటించేదాక నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు.

ఆగస్టు 21 నుండి 26 వరకు రాష్ట్ర, జిల్లా బృందాల పర్యటన, జిల్లా కేంద్రాల్లో ప్రెస్ మీట్లు.

ఆగస్టు 29 న ఇందిరా పార్క్ లో మహా ధర్నా.

అప్పటికీ స్పందన లేకుంటే సెప్టెంబరులో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ.

– యుయస్పిసి.లి

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) నిర్ణయించింది.

మంగళవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుయస్పిసి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో యుయస్పిసి నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 15% నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యుకెజి కే పరిమితం చేశారని, ప్రీప్రైమరీ తరగతులను మధ్యాహ్నం



12.00 గంటల వరకే నడపాలన్నారు కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4.00 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12.00 తర్వాత పసి పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.

ప్రాథమిక విద్యకు నష్టదాయకమైన జిఒ 25 ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డిఈఒ, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఇఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులు మంజూరు చేయాలని,

పిఒ 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని యుయస్పిసి నాయకులు విమర్శించారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజ్ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డియస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బిసి, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్ స్కూల్స్ ను, ఎయిడెడ్ స్కూల్స్ ను విద్యాశాఖలో విలీనం చేయాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జిఒ 317 బాధితులకు న్యాయం చేయాలని, జిఒ 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (డిఎ) ను వెంటనే ప్రకటించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ప్రతినెల రూ 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని యుయస్పిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

పై డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యుయస్పిసి నిర్ణయించింది.

ఆమేరకు ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, ఆనాటి నుండి పిఆర్సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యుయస్పిసి పిలుపునిచ్చింది. ఆగస్టు 12,13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండంలు, ఆగస్టు 19 నాడు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని, ఆగస్టు 29న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని యుయస్పిసి నాయకులు ప్రకటించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చావ రవి, ఎ వెంకట్(టిఎస్ యుటిఎఫ్), సిహెచ్ అనిల్ కుమార్, ఎన్ తిరుపతి(టిపిటిఎఫ్), ఎం సోమయ్య, టి లింగారెడ్డి(డిటిఎఫ్), కొమ్ము రమేష్ (బిటిఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ,ఎస్టీ టిఎఫ్), ఎస్ హరికిషన్(టిటిఎ), బి కొండయ్య (ఎంఎస్ టిఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ ఎస్టీ యుయస్) పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు



**-ప్రజల సమస్యల పరిష్కారమే అధికారుల తొలి బాధ్యత : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**- మేడ్చల్--మల్కాజిగిరి ప్రజావాణిలో 128 వినతుల స్వీకరణ**

**- పెండింగ్ లేకుండా అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం**

**- తిరస్కరించిన దరఖాస్తులకు స్పష్టమైన కారణాలు తెలియజేయాలన్న సూచన**

**- ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశం**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో స్వీకరించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని, ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 128 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసంతో ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి అధికారిపై ఉన్న బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును ఆలస్యం చేయకుండా పరిశీలించి, అర్హత మేరకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా, వివరంగా తెలియజేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి దరఖాస్తుపై చేపట్టిన చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టారు.

## గడువు ముగిసిన సరుకులను వినియోగిస్తున్న
# హాస్టల్ వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

**- భీమా సాహెబ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

అక్కన్నపేట ఆగస్టు 4 మిషన్ ఆంధ్ర : గడువు ముగిసిన నాసిరకం సరుకులను వినియోగిస్తూ పిల్లల అనారోగ్యానికి కారణం అవుతున్న విజయపురి ఎస్టి బాయ్స్ హాస్టల్ వార్డెన్ పై చర్య తీసుకోవాలని లితెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోడా మోహన్ నాయక్, భీమా సాహెబ్‌లి లు ప్రభుత్వాన్ని కోరారు... నేడు గిరిజన సంఘం ఆధ్వర్యంలో నగర అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ,రమేష్,శ్రీనివాస్ లతో కలిసి శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా ఉన్న గిరిజన బాలుర హాస్టల్ను గిరిజన సంఘం బృందం సందర్శించింది... ఈ సందర్భంగా పిల్లలతో కలిసి గిరిజన సంఘం నాయకులు భోజనం చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ గడువు ముగిసిన జీలకర్ర తదితర సరుకులను వంటలో వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అలాగే మెనూ ప్రకారం పిల్లలకు సరిపోను భోజనం అందించడం లేదని పిల్లలు వాపోయారు.. 120 మంది పిల్లలకు కేవలం నాలుగు లీటర్ల పాలు మాత్రమే తీసుకుంటున్నారని తెలిపారు.. నీళ్ల చారు, అధిక మొత్తంలో నీళ్లు కలిపిన మజ్జిగ అనే పిల్లలకు దిక్కు అవుతుందని అన్నారు.. మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనంలో రెండు రకాల కూరలు వడ్డించాల్సి ఉండగా కేవలం ఒకే రకం కూర పెడుతున్నారని తెలిపారు.. పిల్లలకు సబ్బుల బిల్లు యూనిఫార్మ్ ఇప్పటివరకు అందించలేదన్నారు అలాగే పీఈటి సార్ కంప్యూటర్



ఆపరేటర్ అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండటంవల్ల పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ పాఠశాలను పదో తరగతి వరకు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు పదో తరగతి వరకు లేని మూలంగా చాలామంది గిరిజన విద్యార్థులు డ్రపౌట్స్ గా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు...

## సింగిల్ విండో సహకార సంఘాల పాలకవర్గాలను ఎన్నికల ద్వారా కాకుండా నామినేటెడ్ పద్ధతిలో నియమించాలి



అక్కన్నపేట, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) సింగిల్ విండో సహకార సంఘాల పాలకవర్గాలను ఎన్నికల ద్వారా కాకుండా నామినేటెడ్ పద్ధతిలో నియమించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించే కీలక సంస్థలైన సింగిల్ విండో సహకార సంఘాలకు రైతులే తమ ఓట్లతో ప్రతినిధులను ఎన్నుకునే హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల తీర్పుపై విశ్వాసం ఉంటే ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ విధానం ద్వారా రాజకీయ అనుకూలులకు పదవులు కట్టబెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని సూచించారు. రైతుల ఓటు హక్కును, స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే నిర్ణయాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధి కోసం పనిచేసే సింగిల్ విండో సహకార సంఘాలను రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చే ప్రయత్నాలను రైతు సమాజం సహించదని హెచ్చరించారు.

ప్రభుత్వం వెంటనే నామినేటెడ్ విధానాన్ని రద్దు చేసి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి రైతులే తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించాలని ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు.

# తాండూర్‌లో కనుచూపు మేర కనపడని కాంగ్రెస్ పార్టీ

**-తాండూరు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీశైల్ రెడ్డి**

**-తాండూర్‌లో బీఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ సమీక్ష.. 71శాతం డిజిటలైజేషన్ పూర్తి**



తాండూరు ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) ఎకరాల్లో భూములు కొని.. బకరాలకు గజాల్లో అమ్మడం ఆపేసి ఎస్ ఐ ఆర్ పై దృష్టి పెట్టండి అంటూ సాక్షాత్తు ముఖ్యమంత్రి తాండూర్ ఎమ్మెల్యేకు బహిరంగంగా సూచించాల్సిన పరిస్థితి వచ్చిందంటే కాంగ్రెస్ పార్టీ పనితీరు ఏ విధంగా ఉందో ప్రజలు గమనించాలని తాండూర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల అన్నారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో శ్రీశైల్ రెడ్డి పంజుగుల అధ్యక్షతన ఎస్ఐ ర్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపు మేరకు ఎస్ ఐ ఆర్ పై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారని చెప్పారు. ఆర్డీవో లెక్కల ప్రకారం నియోజకవర్గంలో దాదాపు 71 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాండూర్ పట్టణంలో బోగస్ ఓట్లు, డబుల్ ఓట్లు, మృతుల ఓట్లు, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన ఓట్ల పరిశీలన ఎక్కువగా ఉండటంతో ప్రక్రియ కొంత ఆలస్యమవుతోందని శ్రీశైల్ రెడ్డి తెలిపారు. మిగిలిన ఆరు రోజుల గడువులో పార్టీ శ్రేణులు మరింత అప్రమత్తంగా పనిచేస్తున్నాయని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాస్వామ్య ప్రక్రియపై విశ్వాసంతో బీఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. పార్టీ అధిష్టానం, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు పాల్గొంటున్నాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పకడ్బందీగా జరగాలన్న కేసీఆర్ ఆలోచన మేరకు పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫామ్‌లు తిరిగి ఇవ్వని వారు వెంటనే అందజేయాలని తాండూర్ ప్రజలను కోరారు. తాండూర్‌లో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఓటు ఉన్నవారు అక్కడి ఓటును రద్దు చేయించుకుని తాండూర్‌లోనే ఓటు పొందాలని సూచించారు. మిగిలిన గడువును సీరియస్‌గా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు శ్రీశైల్ రెడ్డిపంజుగుల పిలుపునిచ్చారు.

ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మీర్జాపూర్ పరిధిలో సీజనల్ వ్యాధుల దృశ్య స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

అక్కన్నపేట విజన్ ఆంధ్ర ఆగస్టు 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో మంగళవారం రోజున డాక్టర్ పి. కొండల్ రెడ్డి మండల స్పెషల్ అధికారి,మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక పాఠశాల,హైస్కూల్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ స్కూల్ నందు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆషాడే కార్యక్రమంలో పాల్గొని ఆశ కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం మరియు ప్రతిరోజు 30 గృహాలకు తగ్గకుండా ఫీవర్ సర్వే డ్రై డే కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా రోజువారి రికార్డు నిర్వహిచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ మండల వైద్యాధికారి వైద్య సిబ్బంది గ్రామ సర్పంచులు భూక్య రాజేశ్వరి, తిరుపతి నాయక్, వంగరామాయపల్లి మరియు వేల్పుల సంపత్ కుమార్ మీర్జాపూర్ మరియు ఉప సర్పంచ్ లు, స్వరను,రాజు,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా 'బాల సభ' నిర్వహణ

గజ్వేల్ నియోజకవర్గం, 04 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) :పాఠశాలల్లో విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడానికి, వారిలోని నాయకత్వ లక్షణాలు మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి నిర్వహించే కార్యక్రమమే "బాల సభ" ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.పి.సింగ్ అన్నారు. మంగళవారం కొడకండ్ల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ కొండయ్య, గ్రామ కార్యదర్శి స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ బాలసభ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా కార్యక్రమాలను ప్లాన్ చేసుకుని, యాంకరింగ్, నాటకాలు, ఉపన్యాసాలు, పాటలు వంటి పలు సృజనాత్మక కార్యక్రమాలను ప్రదర్శించాలని తెలిపారు. విద్యార్థుల చేత, విద్యార్థుల కోసం నిర్వహించే సభ కావడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' గురించి మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ స్పెంట్ బడ్జెట్ లో అక్రమాలకు పాల్పడిన ఎస్ ఓ ల పై చర్యలు తీసుకోవాలి

**జిల్లా విద్యాశాఖధికారికి పిర్యాదు**

**- బందు గణాలు,మరియు అకౌంటెంట్ల పేర్ల మీద పీపీఏ లు**

**-లక్షలాది రూపాయలతో హైదరాబాద్‌లో నాసిరకం వస్తువుల కొనుగోళ్లు**



భూపాలపల్లి జిల్లా ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర ) జిల్లాలో ఉన్నటువంటి కేజీబీవీ పాఠశాలల్లో మిగిలిన బడ్జెట్ లో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఇదే అదునుగా భావించి కేజీబీవీ నూూ లు అప్పటి ఫైనాన్సియల్ అకౌటింగ్ ఆఫీసర్ తో కుమ్మకై వివిధ రకాల బిల్లులు పెట్టి అట్టి బిల్లులకీ సంబందిచిన పీపీఏ లు వారి బంధువులు మరియు వారికి తెలిసిన వారిపై, పాఠశాల అకౌంటెంట్ పై బిల్లులు చేసి లక్షలాది రూపాయలు తీసుకున్నారు అని సమాచార హక్కు చట్ట కార్యకర్త కుసుమ రామకృష్ణ అన్నారు. కేజీబీవీ లో అన్ స్పెంట్ బడ్జెట్ పై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా నాకు సమాచారం అందిచడం లో తప్పు దారి పట్టించినప్పటికి నాకు సమాచార హక్కు చట్టం పై ఉన్నా అవగాహనా తో పూర్తి సమాచారం తీసుకోగ లక్షలాది రూపాయల అక్రమాలు బయటకు వచ్చాయని రామకృష్ణ అన్నారు. అలాగె పాఠశాలకు సంబందించిన బీరువాలు మరియు టేబుల్స్, ఛైర్స్ వివిధ రకాల వస్తువులు మన జిల్లాలో అందుబాటులో ఉన్నప్పటికీ మన జిల్లా కేజీబీవీ ఎస్ ఓ లు హైదరాబాద్ లో ఉన్నా షాప్ ల వారితో ఒప్పందం కుదుర్చుకొని ఎక్కువ ధరలకు నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేసి షాప్ వారి పేరు మీద పీ పీ ఏ లు చేసి వారి వద్ద నుండి కమిషన్స్ తీసుకున్నారని రామకృష్ణ ఆరోపించారు. ఇట్టి విషయం పై జిల్లా జిల్లా విద్యాశాధికారి గారు సమగ్ర విచారణ జరిపి కేజీబీవీ ఎస్ ఓ ల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సింది కుసుమ రామకృష్ణ విజ్ఞప్తి చేసారు.

# ఇరవై ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- సొంత ఖర్చులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు సర్పంచ్ గబ్రు చౌహాన్**

**- సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ**

**- సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపిన వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్,తాండ వాసులు**



నందిగామ:ఆగస్టు 04(విజన్ ఆంధ్ర న్యూస్); గత ఇరవై సంవత్సరాలుగా సిడి తాండలో తండా వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు స్థానిక సర్పంచ్ గబ్రు చౌహాన్ పరిష్కరించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చాకలిదానిగుట్ట తండాలో గత ఇరవై సంవత్సరాలుగా తండా వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను స్థానిక సర్పంచ్ గబ్రు చౌహాన్ తన సొంత ఖర్చులతో తాండలోని ఐదవ వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి తండా వాసుల విద్యుత్ సమస్యను పరిష్కరించారు.అభివృద్ధి అంటే సిడి తాండ, సిడి తాండ అంటే అభివృద్ధి అని తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాండలో విద్యుత్ సమస్య వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సొంత ఖర్చులతో సమస్యను పరిష్కరించామన్నారు.తాండలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్ మాట్లాడుతూ సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని అన్నారు. సమస్యల పరిష్కారంలో ముందుంటున్న సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,నాగేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లీకేజీతో యువకుడి మృతి

**- బాలానగర్ టీ-జంక్షన్ వద్ద అర్థరాత్రి విషాదం**

**- చెరకు రసం దుకాణం వద్ద విద్యుత్ లీకేజీ గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు**

**- మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించిన పోలీసులు**

**- మృతుడి వయస్సు 28--30 సంవత్సరాల మధ్యగా అంచనా**

**- మృతుడి వివరాలు తెలిసిన వారు బాలానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీ–జంక్షన్ వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో 28 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. సమీపంలోని శ్రీ మల్లికార్జున షుగర్‌కేన్ జ్యూస్ షాప్ వద్ద విద్యుత్ లీకేజీ కారణంగా యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి చెరకు రసం దుకాణంలోని విద్యుత్ కనెక్షన్‌లో లీకేజీ ఉన్నట్లు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి గుర్తింపునకు పోలీసులు చర్యలు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతన్ని గుర్తించగలిగిన వారు వెంటనే బాలానగర్ పోలీసులను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ఇచ్చారు: బాలానగర్ పోలీస్ స్టేషన్: 8712663209, ఎస్ఐ వినోద్: 8712663202, ఎస్‌హెచ్‌ఓ, బాలానగర్: 8712663200